


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,31 ఆగస్టు 2025

8 పేజీలు


## గ్రామగ్రామాన ఏజెంట్లు.. పెదపూడి రైస్‌మిల్లుల్లో సిండికేట్లు

## యధేచ్ఛగా రేషన్ బియ్యం


# స్మగ్లింగ్



నెలనెలా మామూళ్ళతో పౌరసరఫరాల అధికారులు



- శ్రీనివాస రైస్‌మిల్లు కేంద్రంగా అక్రమ రవాణా
- కాకినాడ జిల్లాలోని రేషన్ బియ్యం అంతా పెదపూడికే...!
- బియ్యం రవాణాకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు
- చూసీచూడనట్లు మిన్నకుండిపోతున్న పౌరసరఫరాల శాఖ అధికారులు
- శ్రీనివాస రైస్‌మిల్లు యాజమాన్యం చెప్పిందే వేదం...!
- మిల్లులే కేంద్రంగా మాఫియా
- విజిలెన్స్‌లో సిబ్బంది కోరతతో తనిఖీలు నిల్
- పెదపూడి మాఫియాపై కొరడా ఝులిపించాలని ప్రజలు డిమాండ్



ప్రభుత్వం మారింది...కూటమి ప్రభుత్వం పౌరసరఫరాల వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చారు...అయినా పౌరసరఫరాధికారుల అవినీతితో రేషన్ దందాను మాత్రం కట్టడి చేయలేక పోతున్నారు. ప్రభుత్వం ప్రతి నెలా పేదలకు సరఫరా చేస్తున్న సరుకంతా దళారుల చెంతకు చేరుతున్నాయన్నది స్పష్టమవుతోంది. తాజాగా కాకినాడ జిల్లా పెదపూడి మండలం పెదపూడిలో ఓ రైస్‌మిల్లు కేంద్రంగా అనేక మిల్లులను బెల్ట్‌గా అల్లి , గ్రామగ్రామాన ఏజెంట్లుతో యధేచ్ఛగా రేషన్‌బియ్యం దందా నడుపుతున్నారు. అత్యంత స్మార్ట్‌గా సిండికేట్లతో...గ్రామగ్రామాన ఏజెంట్లు ఏర్పాటు చేసుకుని పెద్దయెత్తున రేషన్ మాఫియా నడుపుతున్నాడు పెదపూడి డాన్...దీంతో చెలరెగుతున్న డాన్ అంతటా పేమెంట్లు జరిగాయని...ఎవరూ ఆపరు.. ఆపితే శ్రీనివాస రైస్ మిల్లు పెదపూడి పేరు చెప్పండి... నేను తప్ప కాకినాడ జిల్లాలో ఎవరు వ్యాపారం చేయడానికి వీల్లేదు... నాకు తప్ప వేరే వ్యక్తికి బియ్యం ఇవ్వకూడదు... పొరపాటున ఇస్తే పట్టిస్తా...అధికారులంతా నాచేతిలోనే ఉన్నారు..ఎవరైనా అడ్డుపడితే వెనుకా ముందూ చూడకుండా గుద్దేయండి... ఇది పెదపూడి రైస్‌మిల్లు సిండికేట్ డాన్ గ్రామ గ్రామాన ఇంటింటికి తిరిగి బియ్యం కొనుగోలు జరిపే రిట్కెల్ ఏజెంట్లకు ఇచ్చిన ఆదేశమట..పెదపూడి కేంద్రంగా చెలరేగిన రేషన్ మాఫియా బియ్యం డాన్ కనుసన్నల్లో బెల్ట్ మిల్లులను సిండికేట్లు, గ్రామ గ్రామాన ఏజెంట్లుపై ఉభయ గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

ఉభయ గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..

## స్త్రీ శక్తి పథకంతో మహిళల సాధికారత

**- కాకినాడ సిటీ నియోజకవర్గం స్త్రీ శక్తి సభలో వనమాడి కొండబాబు, జ్యోతుల నవీన్**




**కాకినాడ,మేజర్‌న్యూస్:** ఆడబిడ్డలను,అక్కాచెల్లెమ్మలను సామాజికంగా, ఆర్థికంగా పైకి తీసుకొచ్చి, వారి కాళ్లపై వాళ్లు సొంతంగా వ్యాపారాలు చేసుకొని ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వనమాడి కొండబాబు, జ్యోతుల నవీన్,పేరాబత్తుల రాజశేఖర్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో పరలోవ పేట నందు "స్త్రీ శక్తి సమావేశం" నిర్వహించారు. కూటమి ప్రభుత్వం మహిళలకు

- తరువాయి 2లో..

## వెంకన్న ఆలయం వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎన్‌హెచ్ అధికారుల పరిశీలన..

**-ఫలించిన ఈవో రాధాకృష్ణ, వెంకన్న భక్తుల కృషి**
**-మంత్రి దుర్గేష్, ఎంపీ పురందరేశ్వరి చొరవతో ఎన్‌హెచ్ అధికారుల రాక**





పెరవలి,మేజర్‌న్యూస్ : భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్నవరప్పాడు వెంకన్న ఆలయం వద్ద జాతీయ రహదారిపై ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌కు గల అవకాశాలను పరిశీలించడానికి జాతీయ రహదారులశాఖ అధికారులు ఆగస్టు 30వ తేదీశనివారం అన్నవరప్పాడు వెంకన్న ఆలయం వద్దకు వచ్చి ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి గల సాధ్యాసాధ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనిఅన్నవరప్పాడు వెంకన్న ఆలయ కార్య నిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. ప్రతి శనివారం వెంకన్న ఆలయానికి వేలాది మంది భక్తులు తరలివస్తున్నారని ప్రమాదాలు జరగకుండా పెరవలి పోలీస్ వారు ఆలయ సిబ్బంది అనేక జాగ్రత్తలు తీసుకుంటున్న చిన్నచిన్న స్వల్ప ఘటనలు జరుగుతున్నాయని దీనిని దృష్టిలో ఉంచుకుని తన ఆధ్వర్యంలో అన్నవరపాడు గ్రామస్తులు వెంకన్న భక్తులు కలిసి రాష్ట్ర పర్యాటక శాఖ

- తరువాయి 2లో..


పదవీవిరమణ శుభాకాంక్షలు

మానవతను మమతలతో మిళితంచేసి
అనురాగాన్ని ఆప్యాయతతో సమ్మేళనపరచి
ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మీవంతు పాత్రను
సమర్ధవంతంగా నిర్వహించి మా అందరి
హృదయాలలో సుస్థిరస్థానమేర్పరచుకొన్న మీరు
విజయవంతమైన సర్వీసును పూర్తిచేసుకొని
నేడు పదవీవిరమణచేయుచున్న
శుభవేళ మీకివే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు



గౌ॥ శ్రీ జి. పాండురంగారావు
సూపరింటెండెంట్ ఇంజనీర్
పబ్లిక్ హెల్త్ సర్కిల్, రాజమహేంద్రవరం

పబ్లిక్ హెల్త్ సర్కిల్ అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది
రాజమహేంద్రవరం

ఇ.వి.యస్. ప్రసాద్
డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్

డి. సత్యనారాయణ
డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్

కె. శ్రీధర్
డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్

జె. అరుణజ్యోతి
సూపరింటెండెంట్

యం.యన్.వి.యస్. ప్రసాద్
సూపరింటెండెంట్

జి. ఆదిలక్ష్మి
టెక్నికల్ ఆఫీసర్

వి.యన్.వి. సత్యనారాయణ
టెక్నికల్ ఆఫీసర్

# ఎక్సరే మిషన్ సేవలపై రోటరీ దృష్టి సారించాలి

- ఎమ్మెల్యే కొండబాబు
- మహేష్ బాబుకు మీ మా అందరి తరపున అభినందనలు
- ఎక్సెల్ రమేష్ సేవలు ప్రశంసనీయం







**కాకినాడ,మేజర్‌న్యూస్ :**రోటరీ క్లబ్బులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కాకినాడ నగరశాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ మరియు రోటరీ క్లబ్ కాకినాడ సంయుక్త సమావేశం తడాల బుజ్జి అధ్యక్షతన రోటరీ ఎస్ఎంఎస్ సర్వీస్ సెంటర్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ రోటరీ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎందరికో జీవితాలు ఇస్తున్నారని అదే విధంగా ఎక్సరే ప్లాంట్ ఏర్పాటు చేసి పేదప్రజలకు ఎక్సరేసేవలనుఅందుబాటులోకి తీసుకురావాల్సిందిగా కొండబాబు కోరారు. ఇందుకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలను అందిస్తామన్నారు. మహేష్ బాబు ఫౌండేషన్ ద్వారా ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడుతూ మహేష్‌బాబుకు మీ మా అభినందనలు అంటూ ఆయన వృత్తిలో మరింతగా రాణించాలంటూ ఎమ్మెల్యే కొండబాబు శుభాకాంక్షలు తెలిపారు.రోటరీ క్లబ్ కాకినాడ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 30 లక్ష రూపాయలు విలువ చేసే సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను ఉచితంగా వేయడానికి మరియు 15 లక్షల విలువ చేసే 60 కుట్టు మిషన్లు, ప్రభుత్వ పాఠశాలలకు 15 లక్షల విలువచేసే స్పోర్ట్స్ కిట్లను ఎమ్మెల్యే కొండబాబు మరియు రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ వై.కళ్యాణ్ చక్రవర్తి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ వై కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ఉమన్ ఎంపవర్మెంట్ కు రోటరీ అధికార ప్రాధాన్య ఇస్తోందని చెప్పారు. రోటరీ క్లబ్ కాకినాడలో 12 మంది వివిధ రంగాల ప్రముఖ మహిళలు సభ్యత్వం తీసుకోవడంగొప్ప విషయంగాకొనియాడారు. ఇద్దరు పురుషులు కూడాసభ్యత్వం స్వీకరించారని చెప్పారు.క్లబ్ అధ్యక్షులు తడాల బుజ్జి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు అద్భుతంగా జరుగుతున్నాయన్నారు. మహేష్ బాబు ఫౌండేషన్ నుండి సహాయ సహకారాలను రోటరీ క్లబ్ కాకినాడ ద్వారా సమాజానికి అందించడానికి ఎక్సెల్ రమేష్ విశేష కృషి చేశారని కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాలలో సుమారు 5 కోట్ల రూపాయలు విలువచేసే సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ను ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందించాలన్న ప్రాజెక్టుకు అనుమతులు లభించాయని ప్రకటించారు. అపస్మార్క స్థితిలో పడిపోయిన వారిని సిపిఆర్ ద్వారా రక్షించవచ్చని అందుకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని వైద్య సంఘాలు రోటరీ క్లబ్బుల భాగస్వామ్యంతో నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని, ఇప్పటికే పలుచోట్ల అమలు చేస్తున్నామని డాక్టర్ కళ్యాణ చక్రవర్తి చెప్పారు 400 మంది నూతన సభ్యులు రోటరీ సభ్యత్వాన్ని స్వీకరించారని అన్నారుకాకినాడ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు బుల్ చంద్ మాట్లాడుతూ కాకినాడ మెయిన్ రోడ్డు గోతుల తో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రమాదాలు కూడా అవుతున్నాయని మరియు దేవాలయం వీధిలో వన్ వే ట్రాఫిక్ కచ్చితంగా అమలు చేయాలని దీని ద్వారా రహదారి ప్రమాదాలను నివారించడమే కాక ట్రాఫిక్ జామ్‌లను కూడా తగ్గించవచ్చని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా ఎమ్మెల్యే కొండబాబును కోరారు.రోటరీ క్లబ్ కాకినాడ ద్వారా సమాజానికి సేవలందిస్తున్న ఎక్సెల్ రమేష్‌ను ఎమ్మెల్యే కొండబాబు ఘనంగా సత్కరించి జ్ఞాపకం బహుకరించారు. ఎమ్మెల్యే కొండబాబును రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి దంపతులు క్లబ్ అధ్యక్షులు తడాల బుజ్జి, రోటరీ అసిస్టెంట్ గవర్నర్లు సురభి శారద, అప్పసాని కృష్ణ కుమారి లు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి సత్య గాదే, మెంబర్షిప్ కమిటి చైర్మన్ అహమ్మద్, సర్వీస్ కమిటీ చైర్మన్ తడాల వరప్రసాద్, సీనియర్ రొటేరియన్ సీతాపతిరావు, బాబి, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా,ఉపాధ్యక్షులు మాజేటి పవన్,లంక సాయిబాబు, మాచారెడ్డి, చిరంజీవి రెడ్డి, చోడవరపు డా.మూర్తి, గొడవర్తి సత్యమూర్తి, సోని స్టూడియో అధినేత బుజ్జి, డా.పరశురామ్ తోపాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## జ్యోతులనెహ్రూ ఫౌండేషన్ ద్వారా
## దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ 20 మూడు చక్రాల ట్రై సైకిల్ లు దివ్యాంగులకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ప్రతి దివ్యాంగుడు ని పేరుపేరునా పలకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులకు 100 సైకిళ్లు పంపిణీ చేయాలని ఈరోజు 20 మంది దివ్యాంగులకు అందజేశామని మిగతా వాటిని అంచలంచలుగా వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునే పెన్షన్లన్నీ పెంచడం జరిగిందని గత ప్రభుత్వ ఫేక్ సర్టిఫికెట్లతో వికలాంగ పెన్షన్ తీసుకుంటున్న వారిని తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని కానీ అర్హులైన వారికి కూడా నష్టం జరుగుతుందని ఈ నెల వరకు నోటీసు ఇచ్చిన వారందరికీ పెన్షన్లు అందజేసి తరువాత అనర్హులను తొలగించే చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జీను మణిబాబు, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, పోతుల మోహనరావు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, నీలం శ్రీను, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, పిలా మహేష్, రాయి సాయి, బద్ది సురేష్, కుంచే తాతాజీ, సాంబత్తుల చంద్రశేఖర్, నండ్ల చిరంజీవి, గెద్దాడ సత్యవేణి, వల్లెపు అన్నవరం, అప్పన వీరబాబు, దివ్యాంగుల నాయకులు అప్పన్న పెద కాపు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో విజ్ఞానదాయకంగా ముగిసిన సదస్సు




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం, ఆదిత్య విశ్వవిద్యాలయంలోని ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం, ఆగస్టు 29–30, 2025న హైబ్రిడ్ మోడ్‌లో జరిగిన రెండు రోజుల 2వ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ఆన్ రీసెంట్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ సిస్టమ్స్‌ను విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో విశిష్ట ప్రముఖులు డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎం. బి. శ్రీనివాస్ ముఖ్య అతిథి డాక్టర్ సూర్య శంకర్ దాన్, ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్. రమ శ్రీ, ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ. రమేష్, రిజిస్ట్రార్ డాక్టర్ జి. సురేష్, ఈ.సి.ఇ విభాగం అధిపతి డాక్టర్ జి. శ్రీదేవి, కన్వీనర్ డాక్టర్ సంజీవ్ కుమార్, ఫ్యాకల్టీ మరియు పార్టిసిపెంట్స్ పాల్గొన్నారు. ప్రముఖ వక్తలు వారి విజ్ఞానదాయకమైన సందేశాలతో ఈ కార్యక్రమాన్ని మరింత సుసంపన్నం చేశారు, సినాప్సిస్ అర్మేనియా డైరెక్టర్, కీనోట్ స్పీకర్ డాక్టర్ వాజ్గెన్ మెలిక్యాన్, 3ఐ ×జలకు పరివర్తనను, డొమైన్ నుండి కేంద్రీకృత ఆర్కిటెక్చర్‌కు ఆటోమేటివ్ సెమీకండక్టర్ సవాలు పరివర్తనను ప్రముఖంగా చర్చించారు. ముఖ్య అతిథి డాక్టర్ సూర్య శంకర్ దాన్, బిట్స్ హైదరాబాద్ ప్రొఫెసర్, సబ్-45ఎఐ టెక్నాలజీ నోడ్‌లలో వి.ఎల్.ఎస్.ఐ పరికర క్యారెక్టరైజేషన్, మోడలింగ్ మరియు సర్క్యూట్ డిజైన్ కోసం ఫిజిక్స్-ఇన్ఫర్మేడ్ మెషిన్ లెర్నింగ్‌పై ప్రభావవంతమైన ప్రసంగం చేశారు. ఈ సమావేశం ప్రపంచ పరిశోధకులు మరియు పరిశ్రమ నిపుణులను ఒకచోట చేర్చింది, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ వ్యవస్థల భవిష్యత్తును రూపొందించడంలో ఇంటర్ డిసిప్లినరీ సహకారం మరియు ఆవిష్కరణలు ప్రాముఖ్యత గురించి వివరించారు.

## కాకినాడ నగరపాలక సంస్థ

ఆర్.ఒ.సి. నెం: 7170/2008/ఎఫ్1 తేది. 28.08.2025

**షార్ట్ టెండరు నోటీసు**

కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో FRU ఆసుపత్రికి సిబ్బందిని సరఫరా మరియు నిర్వహణ నిమిత్తము ఈ క్రింది తెలిపిన విధముగా N.G.O. సంస్థల నుండి మాత్రమే షార్ట్ టెండర్లు కమిషనరు వారిచేగాని వారి అనుమతి పొందిన అధికారిచేగాని స్వీకరించబడును. సదరు టెండర్లు ది.10-09-2025వ తేదీ సాయంత్రం గం.4.00లకు స్వీకరించి అదేరోజు సాయంత్రం గం.4.30లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షములో తెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు చెల్లించుటకు మరియు ధరావత్తు చెల్లించుటకు ఆఖరు తేదీ. 09-09-2025.

1. అంచనా మొత్తం = రూ.45,33,636/-లు
2. టెండరు ధరావత్తు = రూ.10,000/-లు
3. టెండర్ షెడ్యూల్ ఖరీదు = రూ.1000/-లు + 180 GST

| వ.నెం. | వివరములు | కావలసిన సంఖ్య |
|---|---|---|
| 1. | లేడీ మెడికల్ ఆఫీసర్ (WOMEN MEDICAL OFFICER) | 1 |
| 2. | గైనకాలజిస్ట్ | 1 |
| 3. | పీడియాట్రీషియన్ | 1 |
| 4. | ఎనస్తెటిస్ట్ | 1 |
| 5. | స్టాఫ్ నర్స్ | 3 |
| 6. | ఎ.ఎన్.ఎం. | 4 |
| 7. | ల్యాబ్ టెక్నీషియన్ | 1 |
| 8. | ఫార్మాసిస్ట్ | 1 |
| 9. | స్టాఫ్ కమ్ కంప్యూటర్ క్లర్క్ | 1 |
| 10. | థియేటర్ అసిస్టెంట్ | 1 |
| 11. | చౌకీదార్ | 2 |
| 12. | వాచ్‌మెన్ | 2 |
| 13. | ఆయాలు | 2 |

ఇతర విషయములు ఆఫీసు పనిచేయు వేళలయందు ప్రజారోగ్య విభాగమునందు తెలుసుకొనవచ్చును.

షరతులు :

- FRU హాస్పిటల్‌సిబ్బందికి ప్రతి నెల జీతము వారి వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయవలెను.
- సర్వీస్ ఛార్జీలు బిల్లుతో సమర్పించవలెను.
- మరియు ప్రభుత్వ ఉత్తర్వులు జి.వో.ఎం.ఎస్. నెం.1115, HM & FW (D1) డిపార్ట్‌మెంట్, తేదీ.22-10-2005 మరియు కమిషనర్ ఆఫ్ ఫ్యామిలి వెల్ఫేర్ అండ్ ఇ.వో. ప్రిన్సిపల్ సెక్రటరీ HM & FW శాఖ, ఆంధ్రప్రదేశ్ వారి లేఖ, ఆర్.వో.సి. నెం. 1100/RCT-II/VSP-A/2006 ది.12-07-2006వ తేదీ గల లేఖ నందలి షరతులు అన్నియు వర్తించును.
- సదరు N.G.O.కి గతములో ప్రభుత్వ హెల్త్ సెంటర్స్ నిర్వహణలో అనుభవం కలిగి ఉండాలి.

సం/- భావన
కమిషనరు,
నగరపాలక సంస్థ, కాకినాడ

# పోలీస్ శాఖలో ప్రశంసలు అందుకున్న 'ప్రసన్నకుమార్'



- 37 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నారు
- తూర్పు గోదావరిలోనే ఎక్కువగా పనిచేశారు
- రేపు విజయవాడ అడిషనల్ డిసిపి గా పదవి విరమణ

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** పవర్‌ఫుల్ పోలీస్‌గా పనిచేసి వివాదరహితుడిగా పదవీ విరమణ పొందే వారు చాలా అరుదుగా ఉంటారు. అటువంటివారిలో ఎ.వి.ఎల్. ప్రసన్ కుమార్ (అగస్తి వెంకట లక్ష్మీ ప్రసన్నకుమార్)ను ప్రముఖంగా చెప్పుకోవచ్చు. సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగంలో చేరి అడిషనల్ డిప్యూటీ కమిషనర్ స్థాయికి వెళ్లారు. 37 సంవత్సరాల సుదీర్ఘ సర్వీస్‌లో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా అవినీతి మరకలు అంటించుకోకుండా ఆదివారం పదవి విరమణ చెందుతున్నారు. అయితే ఈయన సుదీర్ఘ సర్వీస్‌లో అధిక శాతం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే చేపట్టారు. ఎస్సై, సీఐ సర్వీసులు పూర్తిగా ఈ జిల్లాలోనే వివిధ స్టేషన్లో పూర్తి చేసారు. డిఎస్పిగా పదోన్నతి పొందిన తర్వాత జిల్లా దాటి వెళ్లారని చెప్పవచ్చు. ఈయనకు ప్రస్తుత తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఉన్న అనుబంధం అంతా ఇంతా కాదు. ఎక్కడ పనిచేసినా అమితమైన ఆత్మీయులను సొంతం చేసుకోవడం ఈయన నైజం. పనిచేసిన ప్రతీ చోటా ఓ పక్కన పోలీస్ పవర్ చూపిస్తూనే మరోపక్క ఫ్రెండ్లీ పోలీస్‌గా గుర్తింపు పొందారు.

**ఆయన ఉద్యోగ ప్రస్థానం ఇలా....**

ప్రపంచవ్యాప్తంగా కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్న 1989 మే ఒకటిన ఈయన సబ్ ఇన్స్పెక్టర్‌గా కాకినాడ త్రి టౌన్‌లో బాధ్యతలు చేపట్టారు.ఆరడుగుల ఆజానుబాహుడు...పటిష్టమైన శరీర దారుఢ్యం కలవాడు...ఉడుకు రక్తంతో ఉన్న పాతికేళ్ల కుర్రాడు.ఆయన్ని చూస్తేనే అక్రమార్కులు హడలెత్తిపోయేవారు. అనంతరం ఏలేశ్వరం, పెద్దాపురం, గొల్లప్రోలు, రావులపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సైగా అద్భుతమైన పనితీరును కనబరిచారు. ఎందరో ప్రశంసలు అందుకున్నారు ఈ ప్రసన్న కుమార్. 2001లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొంది రాజమహేంద్రవరం రూరల్ (బొమ్మూరు), సీఐడీ, మాడిమిల్లి, రావులపాలెం, రాజమండ్రి టౌను, పోలవరం లలో పనిచేశారు. ఏజెన్సీ ప్రాంతమైనా మైదాన ప్రాంతమైనా ఎక్కడా తన విధి నిర్వహణలో తగ్గలేదని చెప్పవచ్చు. ఖాకీ పవర్ ఇసుమంతైనా తగ్గించకుండా పనిచేశారు. 2010లో డీఎస్పీగా ప్రదోన్నతి పొందారు. తొలుత సిఐడి ఆ తర్వాత కాశీబుగ్గ, గుంటూరు అర్బన్ స్పెషల్ బ్రాంచ్, రాజమండ్రి నార్త్,అమలాపురం, మధురవాడ ఎసిపిగా పనిచేసి పోలీస్ శాఖలో ప్రసన్నకుమార్ తనదైన ముద్ర వేసుకున్నారు. పనిచేసిన ప్రతి చోటా కీలకమైన కేసులు ఛేదించడంలో ఆయన చేసిన కృషికి ఉన్నతాధికారుల మన్ననలను అందుకున్నారు. 2020లో అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది ట్రాన్స్‌కో విశాఖపట్నం చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా పనిచేసి విద్యుత్ శాఖలో అక్రమాలకు అడ్డుకట్ట వేసారు. అనంతరం గత ఏడాది ఆగస్టు 24న ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ట్రాఫిక్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడే ఆయనకు తెలుగు రాష్ట్రాల్లో ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. అదెలాగంటారా...! ఈయన ట్రాఫిక్ నిబంధనలను తెలియజేస్తూ రోడ్లపై వాహనదారులకు అవగాహన కల్పించిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. ఎవరు ఆ వీడియోలుపోస్ట్ చేసినా మిలియన్ల కొలది వ్యూస్ వచ్చాయి... వస్తున్నాయి. ముఖ్యంగా హెల్మెట్ల వాడకంపై ప్రజలకు అపారమైన అవగాహన కల్పించడంలో ప్రసన్నకుమార్ చేసిన ప్రయత్నం సూపర్ సక్సెస్ అని చెప్పుకోవాలి. కేవలం విజయవాడలో వాహనదారులకే గాక యావత్తు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈయన చేపట్టిన అవగాహన కార్యక్రమాలు లక్షల మందిని ఆలోచింపజేసాయి. శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి వాటిల్లో ఆయన విశేష గుర్తింపు సాధించారు.

**ప్రతిభకు దక్కిన పురస్కారాలు..**.ప్రసన్నకుమార్ సుదీర్ఘ పోలీస్ శాఖ విధి నిర్వహణలో కనబరిచిన ప్రతిభకు అనేక పురస్కారాలు, అవార్డులు దక్కాయి. 1992లో ఆల్ ఇండియా పోలీస్ మీట్ గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే 2008లో సేవా మెడల్, 2014లో ఉత్తమ సేవా మెడల్, 2018లో అతి ఉత్కృష్ట,కమెండేషన్-పది, జిఎస్ఇ -132 ఎంఎస్‌సి-3,క్యాష్‌రివార్డ్స్-16,అప్రిషియేషన్స్-తొమ్మిది అందుకున్నారు. ఇవన్నీ ఆయన ప్రతిభకు ప్రతిబింబాలు కావచ్చు. కాకపోతే వీటన్నిటికంటే ముఖ్యంగా ఎందరో ప్రజాప్రతినిధులు, మేధావి వర్గాల వారు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగులు, జర్నలిస్టులు వంటి వారి ఆత్మీయ అభిమానాన్ని చూరగొన్నారు.

**కుటుంబ నేపథ్యం ఇదీ...**కృష్ణాజిల్లా మచిలీపట్నం కు చెందిన అగస్తి వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి లకు ఈయన ద్వితీయ సంతానం. బిఏ (ఇంగ్లీష్ లిటరేచర్) చేసిన వెంకటేశ్వరరావు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ గా ఉమ్మడి రాష్ట్రంలో విశేష గుర్తింపు పొంది "మెరిట్ నాయుడు" గా కీర్తింపబడ్డారు. అంతేకాదు ప్రసన్నకుమార్ తాతయ్య సుబ్బారావు నాయుడు బ్రిటిష్ పాలలోనే డిప్యూటీ తాసిల్దారుగా పనిచేసే ప్రజలకు ఎంతో మెరుగైన సేవలందించారు. తాతయ్య, తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ఈయన పోలీస్ శాఖను ఎంచుకున్నారు. రాజస్థాన్ బోధ్ పూర్ యూనివర్సిటీలో ఎంఎస్సీ (ఎనాలిట్రికల్ కెమిస్ట్రీ) పూర్తి చేసిన ఈయన పోలీస్ శాఖలో అద్భుతంగా రాణించారు.ఈయన సోదరుడు సురేష్ చదువుతో పాటు క్రీడల్లో జాతీయ స్థాయి గుర్తింపు పొందారు. 1989 మే 1న సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యులు చేపట్టిన ఈయన అదే సంవత్సరం నవంబరు ఐదున సావిత్రిని వివాహం చేసుకున్నారు.ప్రసన్న కుమార్ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. ఈ నలుగురు పిల్లలకు దేశ విదేశాల్లో ఉన్నతమైన విద్యాభ్యాసాన్ని అందించి ఓ చక్కటి జీవిత బాటలు వేశారు.

# కానూరు పీహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో ఫీవర్ సర్వే, ప్రథమ చికిత్స కేంద్రాలు




**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ కె. హేమరాజు ఆధ్వర్యంలో కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్నీ గ్రామాలలో ఆగస్టు 30వ తేదీ శనివారం వాతావరణ మార్పుల దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఫీవర్ సర్వే చేసి ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశారు. కానూరు పిహెచ్ సి పరిధిలో గల అన్నీ గ్రామాలలో ప్రస్తుత వాతావరణం దృష్టిలో పెట్టుకుని మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆదేశాలు అనుసరించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని రోజు ఒక గ్రామం నందు ఫీవర్ సర్వే మరియు ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటులో భాగంగా కానూరు అగ్రహారం నందు ఫీవర్ సర్వే ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేసి వైద్య చికిత్స చేయటం జరిగింది అని మేజర్ న్యూస్‌కు తెలియజేశారు. కానూరు అగ్రహారం గ్రామంలో ఓపి 43 మంది నమోదు కాగా వారిలో దగ్గు, జలుబు ఉన్నవారికి చికిత్స చేసి మందులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. హేమరాజు, సిహెచ్ ఓ కె. జయమణి,యమ్ పిహెచ్ ఈఓఎ. రాజమోహన్ సూపెర్వైజర్లు కె.వి. నాగేశ్వరరావు మరియు ఏయనయమ్ యమ్ ప్రశాంతి, యమ్ యల్హెచ్ పి.స్నేహ, హెల్త్ అసిస్టెంట్ జి.దుర్గా ప్రసాద్ మరియు ఆశాలు పాల్గొన్నారు.

## ఉల్లాస్ అక్షరాంధ్ర ద్వారా నూరుశాతం అక్షరాస్యత సాధించాలి

**- కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి**




**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా నూరుశాతం అక్షరాస్యత సాధించడం లక్ష్యమని మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం పురపాలక సంఘం నందు గల మెప్మా కార్యాలయంలో సిఎంఎం భ్రమరాంబ అధ్యక్షతన ఉల్లాస్ అడల్ట్ వలంటీర్ల ట్రైనింగ్ ప్రోగ్రామ్ జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 1500 మంది నిరక్షరాస్యులను మొదటి విడతగా ఎంపిక చేసి వారికి విద్యాభ్యాసాన్ని అందించేందుకు వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా నూరుశాతం అక్షరాస్యత సాధించే విధంగా కృషి చేయాలన్నారు.

వయోజన విద్య ప్రతినిధి ఆనందరావు, మెప్మా సిఎంఎం జి.భ్రమరాంబ మాట్లాడుతూ చదువు చెప్పేందుకు గాను 150మంది వలంటీర్లను ఎంపిక చేసి మ్యాచింగ్ & బాచింగ్ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.డి. పోశయ్య, మెప్మా జిల్లా అధికారి ఎల్.హెచ్.రవిశంకర్, తదితరులు మాట్లాడుతూ ప్రతీ వలంటీర్ రోజుకు 5 గంటల చొప్పున సాయంత్రం 5 నుంచి 7 గంటల లోపు వయోజనులకు విద్యా నేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఒలు శ్రీదేవి, నర్గీస్, వలంటీర్లు,ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేచే రూ.7.84 కోట్ల మెగా చెక్ అందజేత

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం లోని 48 స్వయం సహాయక సంఘాలకు రూ. 7.48 కోట్లు రుణాలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అందజేశారు.సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామం శ్రీ దొక్కా సీతమ్మ కళ్యాణ మండపంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం రుణమేళా మెగా చెక్కు అందించే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో స్త్రీ శక్తి పథకం అమలుపై కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేసారు. కార్యక్రమం లో మహిళలకు కూటమి ప్రభుత్వం ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలు, స్త్రీలకు తెలుగుదేశం పార్టీ ఏ విధంగా అండగా ఉంటూ స్త్రీలను గౌరవించిందనే విషయాలను ఎమ్మెల్యే మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ పరిశీలకులు బోళ్ల వెంకటరమణ, కూటమి నాయకులు రాజా సూరి బాబు రాజు, విత్తనాల వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి గుమ్ముళ్ల రామకృష్ణ విజయలక్ష్మి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్



బదుగు శ్రీకాంత్, శెట్టి బలిజ కార్పొరేషన్ నాయకులు పెంకె వెంకటేష్, నూనె రామారావు, తోటకూర శ్రీనివాస్, పాలకుర్తి శ్రీను బాబు, ముసిని శ్రీరాములు, అడబాల కుమారస్వామి, ఎపిఎంసి హెచ్ జగదీశ్వరి, మహిళా సంఘాల నాయకులు, వివోఎలు, ఎంఎస్ ఓబిలు, పాల్గొన్నారు.

# ఆక్రమణలకు నిలయంగా 'ఆత్రేయపురం'





ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కాస్త ప్రభుత్వ జాగా కనిపిస్తే చాలు ఆక్రమించేయడం పరిపాటి అయ్యింది. దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఆక్రమణల విషయంలో అధికారులు ప్రేక్షక పాత్ర వహించి చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ఈ విషయం అధికారుల వద్ద ప్రస్తావిస్తుంటే అవునా అలాగా అంటూ అమాయకత్వం వలకబోస్తున్నారు. మండల కేంద్రం ఆత్రేయపురం ఆక్రమణలకు నిలయంగా మారింది. ఆత్రేయపురం కాలువ రేవు వద్ద నుండి ఏటిగట్టు వరకు ఎక్కడ చూసినా ఆక్రమణల పరంపర కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా పెద్ద పేట చర్చి వద్ద నుండి వంటకాలు వరకు ఎడమ చేతి వైపు గతంలో పక్కాగా పంట బోదే ఉండేది. దాని ద్వారా రైతులు పంట పొలాలకు సాగునీరు అందేది. ప్రస్తుతం ఆక్రమణలకు గురి కావడంతో సాగునీరు అందకుండా పోతుంది. శనివారం ఒక వ్యక్తి అక్రమ కట్టడం నిర్మిస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఆ వ్యక్తి ఇంటి నిర్మాణం చేసుకొని ప్రస్తుతం మరింత ఆక్రమించి నిర్మాణం చేపట్టడంతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలను అధికారులు ఆదిలోనే అడ్డుకుంటే ఇలాంటి పరిస్థితి ఎదురయ్యేది కాదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే రీతిన కట్టడాలు నిర్మించుకుంటూ పోతే భవిష్యత్తులో పంట పొలాలకు గ్రామస్తులకు దారి లేకుండా పోతుంది. అలాగే ఏటి గట్టు కూడా పలువురు ఆక్రమించి పక్కా కట్టడాలు నిర్మిస్తున్నారు. దీంతో రాకపోకల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ు పశువుల మకాంలు గడ్డి మేట్లు ఏర్పాటు చేసి ఇబ్బందులు సృష్టిస్తున్నారు. గోదావరి వరద సమయంలో అటు ఇటు తిరిగేందుకు వీలు లేకుండా పోతుంది. ఈ రహదారుల మీరుగా వాడపల్లి వెళ్లే భక్తులు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కలుగజేసుకుని అక్రమ నిర్మాణాన్ని ఏటి గట్టుపై ఉన్నపాకలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** సిద్ధి బుద్ధి ప్రదాత అయిన శ్రీ గణేశుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆకాంక్ష వ్యక్తం చేశారు. శనివారం రావులపాలెంలోని రజకుల వీధిలో సిద్ధంశెట్టి సురేష్ నిర్వహించిన గణపతి హోమం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. హోమంలో పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పోతంశెట్టి రామిరెడ్డి పార్క్ వద్ద నూతనంగా నిర్మించిన గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జక్కంపూడివారి వీధిలో ఏర్పాటుచేసిన వినాయక మండపం, ఆకులమ్మ ఆలయం వద్ద మేదరి సంఘం వారు ఏర్పాటుచేసిన మండపం, కొత్త కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, నందం సత్యనారాయణ, కొప్పిశెట్టి ప్రసాద్, జక్కంపూడి బాలాజీ, సాధనల శ్రీను, కోట వెంకటేశ్వరరావు, పసుపులేటి రాధాకృష్ణ, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలిక మృతి వ్యవహారంలో.. డాక్టర్, హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్

## – నర్సు విధులు నుండి తొలగింపు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మారేడుమిల్లి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న చెదల దివ్య తేజ మృతి పై ఐదుగురు సభ్యులతో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసే విధంగా కమిటీ నియమించడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. బాలిక మృతి సమాచారం తెలిసిన వెంటనే శనివారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పాఠశాల సందర్శించి, ఏంజరిగిందో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈనెల 29వ తేది శుక్రవారం మారేడుమిల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి చదల దివ్యతేజ మృతిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదిక సమర్పించే విధంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ తోపాటు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ డేవిడ్, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శేషారెడ్డి, గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భావనతో మొత్తం ఐదుగురు సభ్యులను విచారణ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. విచారణలో ఎవరైనా తప్పు చేసినట్టు రుజువైతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మారేడుమిల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న దివ్యతేజ విషయంలో విధులపై నిర్లక్ష్యం వహించినందుకు వార్డెన్ యస్.సీతమ్మను, మారేడుమిల్లి ప్రాథమిక వైద్యాధికారిణి గుణశ్రీని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్‌గా నియమించుకున్న నర్సును రిమూవ్ చేయడం జరిగిందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

**అసలు జరిగింది?**

మారేడుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో సిబ్బంది నిర్లక్ష్యమే విద్యార్థిని మృతికి కారణంగా తెలుస్తుంది. ఆశ్రమ




ఉన్నత పాఠశాలలో 7వ తరగతి విద్యార్థినీ చెదల దివ్య తేజ గాయపడి చనిపోయింది. నిన్న సాయంత్రం స్నానం చేసి వస్తుండగా విద్యార్థిని పడిపోయింది.. తలకు తగిలిన గాయం కారణంగా ఆసుపత్రికి తీసుకెళ్లాడానికి హాస్టల్‌లో సిబ్బంది, నర్స్ లేకపోవడంతో బాలిక మృతి చెందింది. ఉదయం మళ్ళీ స్నానం చేసి అనంతరం రూమ్‌లోకి వెళుతుండగా ఒక్కసారిగా కళ్ళు తిరిగి విద్యార్థిని దివ్య తేజ పడిపోయింది. ఆ తర్వాత మారేడుమిల్లి ఆసుపత్రికి హాస్టల్ సిబ్బంది తరలించారు. మారేడుమిల్లి ఆసుపత్రికి తీసుకొచ్చేలోపే స్పృహలో లేదని మెరుగైన వైద్యం కోసం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి హాస్పిటల్ సిబ్బంది రిఫర్ చేసారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చినా విద్యార్థినిని చూసి చనిపోయినట్లు రంపచోడవరం ఆసుపత్రి వైద్యులు నిర్ధారణ చేసారు. మృతి చెందిన విద్యార్థిని మారేడుమిల్లి మండలం గొందివాడ గిరిజన గ్రామానికి చెందిన దివ్య తేజగా గుర్తించారు. ఆకస్మికంగా విద్యార్థిని పడిపోయి ఎలా చనిపోయిందంటూ తల్లితండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. బాలిక మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురికి తరలించారు. రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో మారేడుమిల్లి పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గోదావరి వరద ప్రభావం తగ్గేవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## – డిఆర్ఓ కొత్త మాధవి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** గోదావరి వరద ప్రభావం తగ్గేవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని డిఆర్ఓ కొత్త మాధవి అధికారులను ఆదేశించారు. శనివారం ముమ్మిడివరం మండలంలో గోదావరి ఉధృతి వరద ప్రభావ పరిస్థితుల పట్ల ఆమె అధికారులకు దిశానిర్దేశం చేశారు. గోదావరి తాజా వరద పరిస్థితుల నేపథ్యంలో వరద హెచ్చరికలకు అనుగుణంగా గోదావరి వరద ప్రభావం తగ్గేవరకు అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వరద తాజా పరిస్థితి, సహాయ కార్యక్రమాలు పట్ల రెవిన్యూ విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, ఫిషరీష్, ఐసిడియస్ తదితర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముంపు బారిన పడే ప్రాంతాలలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 8, 9 నెలల గర్భిణీ స్త్రీలను సమీప పిహెచ్సీ, సిహెచ్సిలకు తరలించాలని, ఒక్క గర్భిణీ కూడా ఇంటి వద్ద ఉండకుండా మరొకసారి పరిశీలన చేసుకోవాలన్నారు. ముంపు ప్రాంతాల్లో పిల్లలకు పాలు ఇబ్బందులు లేకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా నివాస ప్రాంతాల్లో పర్యటించి ముంపు బాధితులకు అండగా భరోసాగా నిలవాలన్నారు. బోట్లు లైఫ్ జాకెట్సు, వంటి జాగ్రత్తలతో సహాయక చర్యలకు సన్నద్ధం కావాలన్నారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్యశాఖ అధికారులు ఆదేశించారు. గోదావరి నదీపరీవాహక ప్రాంతాలలోని లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోట్లు, మోటరు బోట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలుపట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయ రాదని సూచించారు. ఇప్పటికే మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను ఆయా నివాస ప్రాంతాల రేషన్ దుకాణాలలో నిల్వలు ఉంచడం జరిగిందన్నారు. ప్రజలు ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా, సమస్యను కంట్రోల్ రూమ్ దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందించడం జరుగుతుందని డిఆర్ఓ స్పష్టం చేశారు. తాసిల్దార్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి వెల్ఫేర్ అధికారి పిల్లి రమేష్ సేవలు మరువలేనివి

## – ఏవో కాశీ విశ్వేశ్వరరావు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, విద్యా మరియు ఉపాధి అవకాశాల విస్తరణకు, సంక్షేమ పథకాల అమలుకు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పిల్లి సత్య రమేష్ చూపిన కృషి మరువలేనిదని కలెక్టరేట్ ఏవో కాశీ విశ్వేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ భవనం నందు బీసీ వెల్ఫేర్ అధికారి రమేష్ పదవీ విరమణ సత్కార వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవో మాట్లా డుతూ సుమారు 41 సంవత్సరాలపాటు వివిధ హోదాలలో పనిచేస్తూ జిల్లా స్థాయిలో ప్రజల అభ్యర్థన లను ఓర్పుతో విని, వాటి పరిష్కారానికి కృషి చేసిన తీరు మన అందరికీ ఆదర్శనీయమన్నారు.పలువురు వక్తలు ప్రసంగిస్తూ ఆయన సేవలు, స్ఫూర్తి మాత్రం ఎప్పటికీ మన జ్ఞాపకాలలో ఎప్పటికీ నిలిచి ఉంటాయన్నారు. భవిష్యత్ జీవితం ఆరోగ్యం, ఆనందం, సంతోషా లతో నిండిపోవాలని మనసారా కోరుకున్నారు.ఈవీడ్కోలు సభలో వసతి గృహ సంక్షేమ అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై వీడ్కోలు పలికారు.

# ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** అంకితభావంతో పని చేసే వ్యక్తులలో చల్లా వీర వెంకట ప్రభాకర రావు ఒకరని పలువురు పేర్కొన్నారు.. సామర్లకోట భారత ఆహారసంస్థలో పని చేస్తూ కార్మిక నాయకుడు అయిన చల్లా వీర వెంకట ప్రభాకర రావు పదవీ విరమణ సందర్భంగా ఖీజ× వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రభాకర రావును పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు కుమారుడు హుస్సేరి పురం గ్రామ టిడిపి అధ్యక్షులు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో ప్రభాకర రావు సేవలను కొనియాడారు. అనంతరం గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు.

# గోదావరి వరద పెరుగుతున్న దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలి





**– ప్రత్యేక అధికారి, పిడి మధుసూధన్**

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** గోదావరి వరద ఉధృతి పెరుగుతుండుటచే గోదావరి వరద ప్రభావం తగ్గేవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, పిడి మధుసూధన్ అధ్యక్షత నియోజకవర్గ స్థాయిలో యున్న ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ.పోలవరం మండల తహశీల్దాలకు మరియు మండల అధికారులను నగర పంచాయితీ,ముమ్మిడివరం నందు సమీక్షా సమావేశము నిర్వహించి ముమ్మిడివరం మండలంలో గోదావరి ఉధృతి వరద ప్రభావ పరిస్థితుల పట్ల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గోదావరి తాజా వరద పరిస్థితుల నేపథ్యంలో వరద హెచ్చరికలకు అనుగుణంగా గోదావరి వరద ప్రభావం తగ్గే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వరద తాజా పరిస్థితి, సహాయ కార్యక్రమాలు పట్ల రెవిన్యూ విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, విషరీష్, ఐసిడియస్, తదితర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముంపుబారిన పడే ప్రాంతాలలో, త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 8, 9 నెలల గర్భిణీ స్త్రీలను సమీప పిహెచ్సీ, సిహెచ్సిలకు తరలించాలని, ఒక్క గర్భిణీ కూడా ఇంటి వద్ద ఉండకుండా మరొకసారి పరిశీలన చేసుకోవాలన్నారు. ముంపు ప్రాంతాల్లో పిల్లలకు పాలు ఇబ్బందులు లేకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా నివాస ప్రాంతాల్లో పర్యటించి ముంపు బాధితులకు అండగా భరోసాగా నిలవాలన్నారు. బోట్లు లైఫ్ జాకెట్సు, వంటి జాగ్రత్తలతో సహాయక చర్యలకు సన్నద్ధం కావాలన్నారు. గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచాలని మత్యశాఖ అధికారులు ఆదేశించారు. గోదావరి నదీపరీవాహక ప్రాంతాలలోని లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోట్లు, మోటారు బోట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలుపట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయరాదని మరియు వినాయక చవితి నిమార్జనలలో ఎవరు గోదావరి లోకి దిగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సినదిగా సూచించారు. ఇప్పటికే మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను ఆయా నివాస ప్రాంతాల రేషన్ దుకాణాలలో నిల్వలు ఉంచడం జరిగిందన్నారు. ప్రజలు ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా, సమస్యను కంట్రోల్ రూమ్ దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందించడం జరుగుతుందని పిడి, డిడబ్ల్యూఎంఎ వారు స్పష్టం చేశారు. నియోజకవర్గ మరియు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో 28వ ర్యాంకు సాధించిన కట్టా భవాని

**– ఘనంగా సన్మానించిన ముక్కామల గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ముక్కామల గ్రామానికి చెందిన కట్టా భవాని ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో జిల్లాలో 28వ స్థానం సాధించిన సందర్భంగా ముక్కామలశ్రీ ఇనప కోళ్ల రాఘవరావు మెమోరియల్ శాఖా గ్రంథాలయంలో ఆగస్టు 30వ తేదీ శనివారం ఆమెకు ఘన సన్మానం చేశారు. రోజుకు 12 గంటల పాటు ముక్కామల గ్రంథాలయంలోని పుస్తకాలు చదివి తన పట్టుదల కృషితో డీఎస్సీ(ఉపాధ్యాయనియామక) పరీక్షలో విజేతయై మన జిల్లాలో 28వ ర్యాంకు సాధించి స్కూల్ అసిస్టెంట్ సోషల్లో విజయం సాధించిన సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కడియాల సాయిరామారావు, రిటైర్డ్ లైబ్రరీ ఎన్ సలాది వీర వెంకట సూర్యనారాయణ, గ్రంథాలయం అధికారి ఎం.వేంకటేశ్వర్లు, గ్రామస్థులు రిటైర్ట్ ఉద్యోగస్థులూ ఆమె కృషి పట్టుద´లను ప్రశంసిస్తూ ఘనంగా సన్మానించి ఆశీస్సులు అందచేసారు. తనకు జరిగిన ఈ సన్మానానికి డీఎస్సీ విజేత భవాని కృతజ్ఞతలు తెలియ చేశారు.

# వేడిగా సామర్లకోట కౌన్సిల్ సమావేశం



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీలో శనివారం మున్సిపల్ కౌన్సిల్‌లో ఇంచార్జ్ మున్సిపల్ చైర్ పర్సన్ గోకిన సునేత్రాదేవి అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో అజెండాపై చర్చకు ముందే మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజెస్, కౌన్సిలర్ కరణం రాజ్ కుమార్, సేపెని సురేష్, పాలిక కుసుమ, రెడ్నం సునీత, జట్ల మోహన్ తదితరులు మాట్లాడుతూ ఈ నెలలో సాధారణ సమావేశం వేయకుండా అత్యవసర సమావేశం ఎందుకు వేశారని మున్సిపల్ కమిషనర్ను నిలదీశారు. చాలామంది సభ్యులకు అజెండా వాట్సాప్‌లో పంపి నేరుగా ఎందుకు ఇవ్వలేదని వారు ప్రశ్నించారు. అజెండాలో అంశాలు తయారీలో జాప్యం ఏర్పడినందున అత్యవసర సమావేశం వేయాల్సి వచ్చిందని మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య వివరణ ఇచ్చారు. ఏడాది కాలంగా టెండర్లు పూర్తయి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కమిషనర్ జాప్యం వహిస్తున్నారని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్లిస్టులో ఎందుకు పెట్టడం లేదని వైస్ చైర్మన్ జాన్ మోజెస్ ప్రశ్నించారు. కమిషనర్ శ్రీవిద్య మాట్లాడుతూ మూడు నోటీసులు కాంట్రాక్టర్లకు ఇవ్వడం జరిగిందని తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏడాది దాటిన పనులకు కూడా చర్యలు తీసుకోకుండా కుంటి సాకులు చెబుతున్నారని వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కమిషనర్ పై ధ్వజమెత్తారు. ఎజెండా ప్రారంభించబోతుండగా గత నెల సమావేశంలో సభ్యులు అడిగిన సమస్యలను ఏ మేరకు పట్టించుకున్నారని, వార్డుల వారిగా వివరించాలని కౌన్సిలర్లు పట్టుబట్టారు. ఒక మున్సిపల్ ఏఈ మినహా మిగిలిన వారు ఎవరూ ఈ విషయంపై సరిగా స్పందించకపోవడం పట్ల కౌన్సిలర్లు ప్రజా సమస్యలపై అధికారులకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ అత్యంత ఘోరంగా ఉందని ఆరోపించారు. ఉత్కంఠ భరితంగా చర్చ జరుగుతుండగా ఒక్కసారిగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దానితో జనరేటర్ ఆన్ చెయ్యాలని సభ్యులు డిమాండ్ చేయగా, సరిగా పనిచేయడం లేదని కమిషనర్ శ్రీవిద్య వివరణ ఇచ్చారు. పనిచేయని జనరేటర్‌కు నెల నెల 50 లీటర్ల డీజిల్ ఖర్చు ఎలా రాస్తున్నారని కౌన్సిలర్ నేతల హరిబాబు నిలదీశారు. ఆ డీజిల్ ఎవరి వాహనాల్లోకి వెళుతుందని నిలదీశారు. జనరేటర్‌ను సైతం నిర్లక్ష్యం చేయడాన్నీ నిరసిస్తూ వైస్ చైర్మన్ సహా కౌన్సిలర్లు సమావేశంలో సెల్ఫోన్ లైట్లు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు.

## బాల్య వివాహాల వలన అనారోగ్య సమస్యలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చిన్న వయస్సులో గర్భం దాల్చడం వలన అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయని, వీటి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి డా.కె.దీప దైవకృప తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ డి.శ్రీలలిత అధ్యక్షతన బాల్య వివాహాల వల కలిగే నష్టాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తటవర్తి సత్యనారాయణ, డా.స్నిగ్ధ (గైనకాలజిస్ట్), న్యాయవాదులు దారా శ్రీనివాస్, మడికి రాంబాబు, వల్లిబాబు, ప్రభూజీ, దుర్గారావు, మూర్తి, గణేష్, విశాలాక్షి, ప్రసాద్, చిన్న చంటి, దాసం శివ, మండల న్యాయసేవాధికార కమిటి నందు గల పారా లీగల్ వలంటీర్లు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని అదుకోవడమే ఆదివాసి వాల్మీకి సంక్షేమ సంఘం లక్ష్యం

**– మండల నాయకులు వజ్రపు అప్పారావు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ఆదివాసి వాల్మీకి సంక్షేమ సంఘం లక్ష్యమని మండల వాల్మీకి సంక్షేమ సంఘం నాయకులు వజ్రపు అప్పారావు అన్నారు. శనివారం మండలంలోని జడ్డంగి గ్రామానికి చెందిన సంఘ సభ్యులు పులిమెట్ల కాసులమ్మ మృతి చెందడంతో తక్షణ సహాయంగా ఆమె కుటుంబానికి రూ 5000ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఆదివాసి వాల్మీకి సంక్షేమ సంఘం ఆదేశాలు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాళ్ల గడ్డ అర్జున్, స్థానిక సంఘ నాయకులు ముంగారి గణపతి, అమ్మన్న, మద్దికొండ కృష్ణ,భారంగి రాజు బాబు, ప్రకాష్ రావు, మఠంసత్తి బాబు, పులిమెట్ల మోహన్ రావు, తలారి అర్జున్, దూడ సాంబయ్య, బొంకు దొరబాబు పాల్గొన్నారు.

## కాకరపర్రు అంగన్వాడి సెంటర్‌లో ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కాకరపర్రు గ్రామంలో ఆగస్టు 30వ తేదీ శనివారం స్థానిక 60వ నంబర్ అంగన్వాడీ సెంటర్లో ప్రీస్కూల్ ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న పిల్లల యొక్క ప్రగతి వారి తల్లులకు తెలియజేశారు. ప్రతి నెల నాలుగో శనివారం అంగన్వాడి కేంద్రంలో ఉన్నట్టు వంటి బుక్స్ గురించి అంగన్వాడీ సెంటర్లో చేసే యాక్టివిటీస్ గురించి పిల్లల తల్లులకు వివరించి చెప్పేవి ఇంటికి వెళ్ళిన తర్వాత తమ పిల్లలతో చేయించమని తెలియజేశామని అంగన్వాడీ టీచర్ శ్రీదుర్గ మేజర్ న్యూస్‌కు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టీచర్ కట్టుంగ శ్రీదుర్గ అంగన్వాడి హెల్పర్ జ్యోతి మరియు ఏరియాలో ఉన్న తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థిని అనుమానాస్పద మృతి!





**– విచారణ జరిపి బాధ్యులపై చర్యలకు డిమాండ్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని మారేడుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని ఒకరు అనుమానాస్పదంగా మృతి చెందారు. కాగా గిరిజన విద్యార్థిని చెదల దివ్యతేజ మృతిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని గిరిజన నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే బాలిక మృతి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మారేడుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న చెదల దివ్య తేజ హాస్టల్ బాత్ రూమ్ లో శుక్రవారం సాయంత్రం సుమారు 4గంటల సమయంలో కిందపడి తలకు గాయమైనట్టు సమాచారం. కాగా గాయం తగిలి విద్యార్థిని ఇబ్బంది పడుతున్నా సంబంధిత హాస్టల్ సిబ్బంది, గిరిజన సంక్షేమ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే గిరిజన విద్యార్థి దివ్య తేజ చనిపోవడం జరిగిందని ఆరోపణలు వచ్చాయి. హాస్టల్ లో చదువుతున్న విద్యార్థినులకు ఏం జరుగుతుందో గుర్తించలేని పరిస్థితిల్లో హాస్టల్ సిబ్బంది, గిరిజన సంక్షేమ అధికారులు ఉన్నారని, సరైన పర్యవేక్షణ లేని కారణంగానే విద్యార్థినీ నిండు ప్రాణాలు పోయాయని బాలిక కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయి విచారణ తక్షణమే చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

దివ్యతేజ మృతిపై పూర్తి విచారణ చేపట్టాలి మారేడుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న చెదల దివ్యతేజ హాస్టల్ బాత్ రూమ్ లో నిన్న సాయంత్రం సుమారు 4గంటల సమయంలో కిందపడి తలకు దెబ్బతగిలి విద్యార్థిని ఇబ్బంది పడుతున్నా సంబంధిత హాస్టల్ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే గిరిజన విద్యార్థి దివ్యతేజ చనిపోవడం జరిగిందని రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యులు ఆరోపించారు. హాస్టల్లో చదువుతున్న విద్యార్థినిలకు ఏం జరుగుతుందో గుర్తించలేని పరిస్థితిలో హాస్టల్ సిబ్బంది ఉన్నారని, సరైన పర్యవేక్షణ లేని మూలంగానే విద్యార్థినీ నిండు ప్రాణాలు పోయాయన్నారు. ఈ సంఘటనపై పూరిస్థాయి విచారణ తక్షణమే చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల పలువురు డిమాండ్ చేశారు.

# లింగంపర్తి సొసైటీలో యూరియా బస్తాలకై రైతుల ఆందోళన

**– అయ్యవారి ఆశీస్సులు ఉన్న వారికే పిండి బస్తాలు**



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** లింగంపర్తి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రైతులు యూరియా బస్తాల కోసం నిరసన చేపట్టారు. శనివారం ఉదయం రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ శుక్రవారం రాత్రి రైతు సేవ గోదాములో పది టన్నులు యూరియా బస్తాలు దిగుమతి అయినట్లు తెలిసిందని శనివారం ఉదయం రైతులు రైలు సేవ కేంద్రానికి వెళ్లి పిండి బస్తాలకే అడుగ్గా స్టాకు లేదంటే సమాధానం ఇచ్చారన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధికారులు చైర్మన్ సిఫారసు ఉన్న వారికే యూరియా బస్తాలు ఇస్తున్నారు అంటూ ఆరోపించారు. అలాగే రైతు సేవ గోదాములో దిగుమతి అయిన పది టన్నుల ఎరువులను సుమారు 250 బస్తాలు పక్కదారి పట్టించారు అంటూ రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. సొసైటీ కార్యదర్శి ఉప్పలపు విజయ్ కుమారును వివరణ కోరగా లింగంపర్తి సొసైటీలోని భద్రవరం, పేరవరం గ్రామాల రైతులకు యూరియా బస్తాలు అందించాల్సి ఉందని పూర్తిస్థాయిలో యూరియా దిగుమతి కానందున సర్దుబాటు చేస్తున్నామని సమాధానం ఇచ్చారు. రైతుకు ఎన్ని ఎకరాలు ఉన్న ఆధార్ కార్డు నెంబర్తో కేవలం ఒకే ఒక బస్తా యూరియా పంపిణీ చేయడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాజకీయ ప్రలోభాలను పక్కనపెట్టి రైతులకు సరిపడేలా డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఇటీవల నూతనంగా చైర్మన్ పదవి అలంకరించిన పెంటకోట మోహన స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో అధికారుల నుంచి సరైన సమాధానం దొరకక రైతులు గగ్గోలు పెడుతున్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో రైతుల కష్టాలను గుర్తించిన నాధుడే కరువయ్యారని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గూగుల్ స్టూడెంట్ అంబాసిడర్ సాయి ప్రదీప్‌ను సన్మానించిన వైసీపీ శ్రేణులు



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** గూగుల్ స్టూడెంట్ అంబాసిడర్‌గా ఎంపికైన సాయి ప్రదీప్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి సతీష్ గోవిందు బాబు శనివారం ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని యర్రవరం గ్రామానికి చెందిన సార్క్ ఫౌండేషన్ సీఈవో సాయి ప్రదీప్ ను ఏలేశ్వరం పట్టణ వైసిపి శ్రేణులు పార్టీ కార్యాలయంలో సత్కరించారు. ఈసందర్భంగా గోవింద్ మాట్లాడుతూ సార్క్ ఫౌండేషన్ చేస్తున్న కృషికి గుర్తింపుగా గూగుల్ ఏఐ అంబాసిడర్‌గా సెలెక్ట్ కావడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రదీప్‌ను ఆదర్శంగా తీసుకొని యువత ఆయన అడుగుజాడల్లో పయనించాల న్నారు. మేధస్సు ఉన్న విద్యార్థులు మన ప్రాంతంలో ఉండడం అదృష్టం అని, రానున్న కాలంలో యువతకు మార్గదర్శకంగా ఉంటూ సమాజానికి మేలు చేసే విధంగా విద్యార్థులకు ప్రదీప్ తర్ఫీదును ఇవ్వాలని కోరారు. అన్ని విధాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రదీప్‌కు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని గోవిందు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు గొడుగునాగేంద్ర, దేగల చంద్రమౌళి, స్పార్క్ చైర్మన్ సందీప్, సభ్యులు సాహుల్, శంఖాని పెంటరావు, భీశెట్టి రాజా, శేఖర్,దత్తి రామకృష్ణ, పట్టాసుబ్బారావు, మామిడాల బాబ్జి,వీరబాబు, భషీర్,బి.ఎస్.జి.బి.టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## సామూహిక లక్ష్మీ గణపతి అభిషేకం





**యు.కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** వాకతిప్ప గ్రామంలో పద్మశాలి రామాలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి గణేష్ మండపంలో శనివారంఉదయంనుంచి సామూహిక లక్ష్మీ గణపతి అభిషేకం కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సుమారు 25భార్య భర్తల జంటలు పాల్గొని హెూమ కార్యక్రమం జరిపించారు. ఈకార్యక్రమం అర్చకులు రవితేజ చేతుల మీదగా జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు మరియు పెద్దలు కూడా పాల్గొన్నారు. వేద పండితులతో కార్యక్రమం నిర్వహించబడింది.

## భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం





**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా కోరిన, కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలన్నీ నిండాయి. ఆలయ ప్రాంగణమంతా భక్తుల గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించింది. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం, మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. బయట నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## విజిలెన్స్ కమిటీ మెంబర్‌గా పాలింగి

**– ఎమ్మెల్యే బండారు సత్కారం**



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కొత్తపేట డివిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమీటీ మెంబర్‌గా ర్యాలి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పాలింగి రవిచంద్రను నియమించారు. పార్టీ పట్ల నిబద్ధతతో అంకిత భావంతో కృషి చేసిన పాలింగి రవిచంద్రకు విజిలెన్స్ కమిటీలో స్థానం ఇవ్వడంతో గ్రామస్తులు శనివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పాలింగి రవిచంద్రను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఎమ్మెల్యేసూచించారు. రవి చంద్రను నియోజకవర్గంలోని కూటమినాయకులు తదితరులు అభినందించారు. ఈకార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ఎస్సిసెల్ అధ్యక్షులు పల్లి కుమార్ రాజా (యేసు), బీరా ఇస్సాక్, బద్దా యేసు, గంటి బ్యాంకు చైర్మన్ చీకరమిల్లి లోవరాజు, కొమ్ము నారాయుడు, కాకర రాజారావు, కొల్లి రాఘవ, గార్లపాటి గోపాలకృష్ణమూర్తి, పొనుగుపాటి విద్యాసాగర్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుకు ఆర్థిక సహాయం చెక్కును అందజేసిన ఏపీడబ్ల్యూజేఎఫ్



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం స్వతంత్ర ఛానల్ రిపోర్టర్ శివ కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి అందరికీ తెలిసిందే. ఈనేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) జిల్లా కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యుడు కే.సత్య తదితరులు ఫెడరేషన్ నుంచి ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. శనివారం పిఠాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గండేపల్లి సూర్యావతి, కోఆప్షన్ సభ్యులు గండేపల్లి బాబీ చేతుల మీదుగా ఈ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ...జర్నలిస్టులు సంక్షేమ కోసం ఫెడరేషన్ నిరంతరం పని చేస్తోందన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడే సంఘంవారి కోసం ఎలాంటి అనేక సహాయ సహకారాలు అందజేస్తున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో,ఫెడరేషన్ సభ్యులు, జర్నలిస్టులు కె.రాంబాబు, సత్య, జోజిబాబు,రామకృష్ణ,సువర్ణం మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అన్ని రంగాలలో అభ్యుదయ, ప్రగతిపదంలో అభివృద్ధి చర్యలకు శ్రీకారం

– కలెక్టర్ మహేష్ కుమార్




**అమలాపురం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజానీకం తలసరి ఆదాయాన్ని పెంచి జిల్లాను అన్నిరంగాలలో అభ్యుదయ, ప్రగతిపదంలో పయనింప చేయడానికి పలు అభివృద్ధి చర్యలకు శ్రీకారం చుట్టామని, వీటిలో కొన్ని చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించి గత ఏడాది పాలనలో చేపట్టిన పలు అభివృద్ధి అంశాలను విశదీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల కాలంగా పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారి 216 సమస్యలను కేవలం నాలుగు నెలల కాలవ్య వధిలో పరిష్కరించి క్లియర్ చేసినట్లు, సెప్టెంబర్ నెలాఖరు నాటికి రోడ్డు ప్యాచ్ వర్క్‌ల నిర్మాణం పూర్తికాబడి పూర్తి స్థాయిలో రాకపోకలకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈదరపల్లి నడిపూడి వంతెనల నిర్మాణాలు పూర్తి కాబడ్డాయని రోడ్డు కిరువైపులా ఆక్రమణలు తొలగించి రెండు నెలల్లో జంక్షన్ల సుందరీ కరణ పనులు పూర్తి చేయడం ద్వారా పూర్తిస్థాయి రాక పోకల ద్వారా ట్రాఫిక్ నియం త్రణకు మార్గం సుగమం అవుతుందన్నారు. అదేవిధంగా స్థానికంగా మరో బ్రిడ్జి నిర్మా ణానికి యువజన చేస్తున్నామని, ఓఎన్జిసి కంటైనర్లు నేరుగా అల్లవరం చేరుకునేందుకు ఈ వంతెనలు ఉపయుక్తంగా మారనున్నాయన్నారు. వీటికి అనుబంధంగా సిసి రోడ్డు 1.5 కోట్ల రూపాయలతో మంజూరయిందన్నారు. స్థానిక రైతు బజారును ఇప్పటికే పునరుద్ధరించడం జరిగిందని ఈ రైతు బజార్ ను 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మాంసం దుకాణాలతో సహా పూర్తిస్థాయిలో నిర్వహించే దిశగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. స్థానికంగా పండే వరి, కొబ్బరి, కోకో పరిశ్రమల ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ పార్కుల ద్వారా మరియు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తులకు అనుగుణంగా యూనిట్లు స్థాపనకు ప్రభుత్వ రాయితీలతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని తెలిపారు. క్వాయర్ పరిశ్రమలు నెలకొల్పి క్వాయర్ మ్యాట్లు మ్యాట్రిసెస్ తయారీకి ప్రోత్సహిస్తున్నామ న్నారు. డ్వాక్రా మహిళల ద్వారా యూనిట్లు నెలకొల్పేందుకు అదేవిధంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి పశుగ్రాసం తయారీ యూనిట్లు నెలకొల్పేందుకు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. కోనసీమ వలసదారుల కేంద్రం ఏర్పాటు చేసి విదేశాలలో నకిలీ ఏజెంట్ల చేతిలో వివిధ రకాలుగా మోసపోయిన, సమస్యల్లో చిక్కుకున్న వారిని భారత రాయబార సంస్థ ద్వారా సంప్రదింపులు జరిపి తిరిగి స్వదేశానికి రప్పించడం ఉపాధి కల్పన కోసం వలస వెళ్లే వారికి మార్గ నిర్దేశం చేయడం జరుగుతోందన్నారు.

సముద్రతీర గర్భంలో సముద్రపు నాచు తయారీకి పైలెట్ ప్రాజెక్టులు నిర్వహిస్తున్నామని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమలు, కోకో పర్మింటేషన్ ద్వారా నాణ్య మైన కోకో గింజలు ఉత్పత్తికి ఎక్స్పోజర్ విజిట్లు నిర్వహించడం జరిగిందని పైలెట్ ప్రాజెక్టులు ప్రతిపాదన దశలో ఉన్నాయన్నారు. వీటిలో సముద్రపు నాచు తయారీ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పైలెట్ యూనిట్లు నడుస్తున్నాయ న్నారు. కొబ్బరి నుంచి 40 రకాల విలువ ఆదారిత వస్తువులను తయారుచేసే విధానాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పశుగ్రాస సంపూర్ణ పోషక దాన యూనిట్లు డ్వాక్రా సంఘాల మహిళల ద్వారా యూనిట్లు నెలకొల్పుతూ పాడి ఉత్పత్తులను గణనీయంగా పెంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. నరేగా అనుసం ధానంతో కొబ్బరి తోటల్లో అంతర పంటగా పశుగ్రాస అభివృద్ధికి చర్యలు తీసుకున్నామన్నారు.

ప్రతి మండలంలో గోదావరి నది వరద ఉధృతి 1,2,3 హెచ్చరికలకు అనుగుణంగా ఏయే గ్రామాలు ముంపు ప్రభావానికి లోనవుతాయో మ్యాపింగ్ చేయడం జరిగిందని అధికారులు బదిలీలపై వెళ్ళినప్పటికీ రూపొందిత మ్యాపింగ్ జియో టాకింగ్ ప్రక్రియ ఆధారంగా సహాయక చర్యలను సులభతరంగా చేపట్టగలుగుతారని ఆయన స్పష్టం చేశారు. రామచంద్రపురం పట్టణంలో క్రీడ స్టేడియం నిర్మాణానికి స్థానిక జి.ఎం.సి. బాలయోగి స్టేడియంలో క్రీడా వసతులు మెరుగుదలకు 250 కోట్లతో ప్రతిపాదనలో రూపొందించామన్నారు. కోనసీమ జిల్లా పర్యాటకానికి కేంద్ర బిందువుగా నిలుస్తుందని ఆ దిశగా వాటర్ ప్లాంట్, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, సాంస్కృతిక టూరిజం ప్రాజెక్టులను డిజైన్ చేశామని, హెరిటేజ్ టూరిజం ద్వారా పురాతన గృహాలను గుర్తించి వాటి నిర్మాణాలు చెక్కుచెదర కుండాపునరుద్ధరించి పూర్వపు సాంప్రదాయ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పర్యాటకులకు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆదుర్రు పాసర్లపూడి జిల్లా ప్రాజెక్టు లను పర్యాటక అభివృద్ధి శాఖ అనుమతించిందన్నారు.

# రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలి

– జిల్లా సాధన సమితి కన్వీనర్ బాలు అక్కిస



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక నూతన జిల్లా ఏర్పాటు చేయాలని రంపచోడవరం జిల్లా సాధన సమితి కన్వీనర్ బాలు అక్కిస డిమాండ్ చేసారు. గతంలో ఐదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం జిల్లాల పునర్విభజన చేసే సమయంలో రంపచోడవరం ప్రత్యేక జిల్లా ఏర్పాటు కొరకు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు ఉద్యమించారని బాలు అక్కిస పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 1.9.2020న రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా సాధన సమితి సమావేశమై నూతన జిల్లా రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ మీటింగ్‌లో తీసుకున్న తీర్మానం ప్రకారం రంపచోడవరం జిల్లా సాధన సమితి ఏర్పాటు చేయడం, కన్వీనర్‌గా బాలు అక్కిసను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అలాగే ఈ కమిటీలో పల్లాల లచ్చిరెడ్డి, యాట్ల విజయ, సీతంశెట్టి సీతారామ రత్తిరెడ్డి, మద్దేటి అంజిరెడ్డి, సోడిశెట్టి వరకిరణ్, అడబాల బాపిరాజు, పి.ఆర్.పి.శ్రీను, మరికొందరు ఉన్నారని, కమిటీ ప్రతినిధులు ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి మండలంలో రంపచోడవరం నూతన జిల్లా సాధన కొరకు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాగా గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అప్పటి జిల్లా కేంద్రమైన కాకినాడ వెళ్లి మండల కమిటీ ప్రతినిధులు కొంతమంది వెళ్ళి రంపచోడవరం జిల్లా ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని ఇచ్చామన్నారు. అలాగే రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని ఏజెన్సీ మండలాల్లో ఒక రోజు స్వచ్ఛందంగా బంద్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. అయితే గత ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు స్వీకరించకుండా ఏకపక్షంగా పాడేరు కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేసి, రంపచోడవరం ఏజెన్సీ మండలాలను పాడేరు జిల్లాలో విలీనం చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎలక్షన్ ముందు రంపచోడవరం చింతూరు ఏజెన్సీ మండలాల ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని కచ్చితంగా రంపచోడవరం జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే నని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మరలా కొత్త జిల్లాల పునర్విభజన చేస్తున్న సందర్భంగా ఈ ప్రాంతంలోని ప్రజలు, నాయకులు గట్టిగా డిమాండ్ చేస్తే రంపచోడవరం జిల్లా ఏర్పడే అవకాశం ఉందన్నారు. కొత్త జిల్లా ఏర్పాటుకు కావలసిన హంగులు అన్నీ రంపచోడవరంలో ఉన్నాయన్నారు. కాబట్టి రాజమండ్రి జిల్లాలో రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతాన్ని కలపకుండా, తప్పనిసరిగా రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. 'పరిపాలనా సౌలభ్యం అనేది మానవచేయాలి' అని పేర్కొంటూ, ఈనెల 31వ తేదీ ఆదివారం రంపచోడవరం జిల్లా సాధన కొరకు రంపచోడవరంలో నిర్వహించే సమావేశానికి అందరిని హాజరు కావాలని ఆహ్వానిస్తున్నామని రంపచోడవరం జిల్లా సాధన సమితి కన్వీనర్ బాలు అక్కిస విజ్ఞప్తి చేశారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

– వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,44,380/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.65,308/-లు, కేశఖండన ద్వారా రూ.7,720/-, తులాభారం ద్వారా రూ.600/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.18,015/- మొత్తం రూ.2,36,023/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ,ఇతర స్వచ్ఛందసేవకులు,వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో భాగంగా అమలాపురం పట్టణంలో సెప్టెంబర్ 2న నల్లా శ్రీధర్ సతీమణి నల్లా ఇంద్రాణి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని నిర్వహికులు తెలిపారు విద్యుత్ నగర్ ప్రక్కన ఐ మైండ్స్ స్కూల్ వేదికగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు శిబిరం జరుగనుందని నిర్వాహకులు ఆర్.డి.ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ సౌజన్యంతో, నల్లా శ్రీధర్ సతీమణి నల్లా ఇంద్రాణి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, అమలాపురం టౌన్ జనసేన పార్టీ మరియు పవన్ కళ్యాణ్ అభిమాన సంఘాల సమన్వయంతో నిర్వహించబడుతోందని, శిబిరంలో క్యాన్సర్, గుండె సంబంధిత, గర్భ సంబంధిత వ్యాధులపై నిపుణ వైద్యులు ఉచితంగా పరీక్షలు చేయనున్నారు. ముఖ్యంగా ఉచిత క్యాన్సర్ టెస్టులు, సర్వైకల్ క్యాన్సర్ పాప్స్మియర్ బ్రెస్ట్ క్యాన్సర్ మెమోగ్రఫీ నోటి క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నారు. అదనంగా ఈసిజి, లివర్, కిడ్నీ క్రియాటిన్ షుగర్, అల్ట్రాసౌండ్, డిజిటల్ ఎక్స్‌రే వంటి వైద్య పరీక్షలు కూడా అందుబాటులో ఉంటాయి.క్యాన్సర్ వంటి ప్రాణాపాయ వ్యాధులను ముందుగానే గుర్తించి సమయానుకూలంగా చికిత్స పొందే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. వివరాలకు 8978777888 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చు అని నిర్వాహకులు తెలిపారు.

## కుడా కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణ పరిధిలో స్థానిక పాండవుల మెట్ట వద్ద గల వ్యవసాయ శిక్షణా కేంద్రం ప్రక్కన త్వరలో చేపట్టబోతున్న కుడా కాంప్లెక్స్ స్థలాన్ని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా శనివారం పరిశీలించారు. ఈయన వెంట తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, సర్వేయర్, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.